విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు**



**హైదరాబాద్,ఏప్రిల్2(చట్టం న్యూస్ ) :** ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 ● సంచిక : 80 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శుక్రవారం 3 ఏప్రిల్ 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

# అమరావతిలో రైతులో సీఎం చంద్రబాబు భేటీ

- అన్‌స్టాపబుల్ అమరావతి అంటూ ప్రకటన
- జగన్ మావిగన్ వ్యాఖ్యలపై మండిపాటు
- శిలాఫలకం వద్ద సాష్టాంగ ప్రణామం

**అమరావతి,ఏప్రిల్2 (చట్టం న్యూస్ ):** అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై ఉద్ధండరాయునిపాలెంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సతీసమేతంగా వెళ్లిన సీఎం చంద్రబాబుకు అక్కడి రైతులు, మహిళలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఉద్ధండరాయునిపాలెంలో శంకుస్థాపన శిలాఫలకాన్ని సీఎం పరిశీలించారు. అమరావతిలో పవిత్ర నీరు, మట్టి ప్రదేశం వద్ద చంద్రబాబు మోకరిల్లారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అమరావతికి వచ్చింది తాత్కాలిక ఇబ్బందులేనని, ఇక అపజయం లేదని అన్నారు. రైతుల ఐకమత్యమే అమరావతిని గెలిపించింది. ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని తయారు చేస్తాం. తెలుగు జాతి గౌరవం, గుండె అమరావతి. వైకాపాకి ఇంకా జ్ఞానోదయం కలగలేదు. వైకాపా పీడ రాష్ట్రానికి విరగడ కావాల్సి ఉందన్నారు.. మావిగన్ అంటూ జగన్ కొత్త పదం తీసుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటో డిక్షనరీలో చూశాను. నాకెక్కడా దాని అర్థం దొరకలేదు. అమరావతిని చంపాలనుకున్న వైకాపా.. బాగుపడే సమస్యే లేదు. వాకౌట్ చేసిన వైకాపాను.. ప్రజలు బ్లాకౌట్ చేయాలి. వైకాపా చేసినంత నీతిమాలిన రాజకీయం ఎప్పుడూ చూడలేదు. అమరావతి, విశాఖ, తిరుపతి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా మాట ఇస్తున్నా. అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. అజరామరం అంటూ ప్రకటించారు. అమరావతికి ఘనమైన చరిత్ర ఉంది. వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ

మిగతా 2వ పేజీలో..



## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

**ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్2 (చట్టం న్యూస్ ):** అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి

మిగతా 2వ పేజీలో..

## అమరావతిని సకాలంలో పూర్తి చేసి చూపాలి

**తెలంగాణకు కేంద్రం మొండి చేయి చూపడం సరికాదు**

**రాజ్యసభలో ఎంపి రేణుకా చౌదరి వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,ఏప్రిల్2 :** ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై రాజ్యసభలో వాడివేడిగా చర్చ జరిగింది. గురువారం నిత్యానందరాయ్ సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పెట్టరా పేరు అమరావతి.. పిలవరా కమరావతి అని... గతంలోనే మాజీ సీఎం జగన్ కు చెప్పానని అన్నారు. 12ఏళ్ళ తర్వాత ఈ బిల్లు సభకు రావడం బాధాకరమని..పాలసీ పెరలాసిస్ కారణంగా ఏపీ 12 ఏళ్ళు నష్టపోయిందని అన్నారు. ఇది అమరావతి రైతుల విజయమని..ఎంత వేధించినా రైతుల నిరసన ఆగలేదని అన్నారు. అమరావతికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని రేణుక చౌదరి అన్నారు. విభజన హామీలు 12 ఏళ్ళ పాటు విస్మరించారని.. దుగ్గరాజపట్నం, కడప స్టీల్

మిగతా 2వ పేజీలో..

## అమరావతికి ఆమోదముద్ర

- రాజ్యసభలోనూ ఏకగ్రీవం
- బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం
- రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల



**న్యూఢిల్లీ,ఏప్రిల్2 (చట్టం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో

మిగతా 2వ పేజీలో..

## జగన్‌కు గౌరవం ఉంటే క్షమాపణలు చెప్పేవారు

**మావిగన్ పేరుతో మళ్లీ రాజకీయ డ్రామాలు** **మండిపడ్డ మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ**

**గుంటూరు,ఏప్రిల్2(చట్టం న్యూస్ ) :** జగన్.. ప్రజాభిప్రాయానికి గౌరవం ఇచ్చే రాజకీయ నాయకుడైతే అమరావతి ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పేవారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యంగ్యంగా మావిగన్ అంటున్నారని విమర్శించారు. మూడురాజధానిఉలు పోయి, ఇప్పుడు మావిగన్ పట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధానిగా అన్ని పార్టీలు ఒప్పుకున్నాయని.. గతంలో జగన్ కూడా అసెంబ్లీలో ఒప్పుకున్నారని తెలిపారు. 2019 ఎన్నికల ప్రచారంలో అమరావతే రాజధాని జగన్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల పేరుతో జగన్ మూడు ముక్కలాటాడి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. వైజాగ్‌ను జగన్ సర్వనాశనం చేశారని.. ఉత్తరాంధ్ర ప్రజలు

మిగతా 2వ పేజీలో..

## అమరావతి బిల్లు పాస్ కావడం..


**ఎంపిగా ఉండడం నా అదృష్టం: ఎంపి కేశినేని**

**అమరావతి,ఏప్రిల్2(చట్టం న్యూస్ ) :** రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో ఐదు కోట్ల ఆంధ్రులలో పట్టలేని ఆనందాన్ని నింపుతుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లు చట్టబద్ధత పొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. గురువారం అమరావతిలో ఎంపీ కేశినేని చిన్న విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి బిల్లు పార్లమెంటులో ఆమోదానికి వచ్చే సమయంలో ఆ ప్రాంతంలోని విజయవాడ ఎంపీగా తాను ఉండడం సంతోషంగా ఉందన్నారు. ఈ బిల్లు చట్టబద్ధతకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నేత, మంత్రి నారా లోకేశ్‌కు కేశినేని చిన్ని

మిగతా 2వ పేజీలో..

## అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం

- కుట్రలు, కుతంత్రాలకు ఇక చెక్ పడినట్లే
- అమరావతి బిల్లుపై పవన్ హర్షం



**అమరావతి,ఏప్రిల్2 (చట్టం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించి.. నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతి అజేయమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. అమరావతి ఇక అజేయమని, అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు'. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పక్షాలు నిర్వహించే సంబరాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, పార్టీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించి అమరావతి

మిగతా 2వ పేజీలో..

## వేసవిలో పశుసంరక్షన మార్గదర్శకాలు పాటించాలి

- వేడి గాలులకు పశువుల్లో ఆరోగ్య సమస్యలు
- పశుపోషక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచనలు
- పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..

**విజయవాడ,ఏప్రిల్2(చట్టం న్యూస్ ):** వేసవికాలంలో సంభవించే ఈదురుగాలులు గ్రీష్మతాపం వడగాలులు వలన పశువుల ఆరోగ్యం క్షీణిస్తుందని ఇది వాటి మరణాలకు దారితీయవచ్చునని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు సూచించారు. అప్పుడు పశువులను కాపాడడానికి పశుసంవర్ధక క్షేత్రస్థాయి సిబ్బంది సూచనలు పశుపోషకులు తూచా తప్పకుండా పాటిస్తే పశువుల్లో వృద్ధి రేట్ పెరిగి పశు సమృద్ధి జరుగుతుందని వాటి ఉత్పత్తి సామర్థ్యం సైతం రెట్టింపు అవుతుందని అన్నారు. పశువుల యాజమాన్యం అనేది ఎలా ఉండాలి అనే అంశంపై గురువారం పశు సంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బందికి మరియు పశుపోషకులకు

మిగతా 2వ పేజీలో..

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

**సభల్లో సిఎం రేవంత్ సందేశం విడుదల**




**హైదరాబాద్,ఏప్రిల్2 (చట్టం న్యూస్ ):** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతున్నాయి . సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన–ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి...

మిగతా 2వ పేజీలో..

## పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ పూర్తి

**ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లకు అభినందనలు**

**ఎక్స్ వేదికగా ప్రకటించిన చంద్రబాబు**



**అమరావతి,ఏప్రిల్2 (చట్టం న్యూస్ ):** పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పోలవరం నిర్మాణంలో మరో కీలక ఘట్టం పూర్తయ్యిందని అన్నారు. డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని తక్కువ సమయంలోనే పూర్తి చేయడాన్ని ప్రశంసించారు. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ, ఇంజనీర్లకు అభినందనలు తెలిపారు. 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా

మిగతా 2వ పేజీలో..

# అమరావతి విజయం రైతులదే

**అధికారంలోకి రాగానే నాలుక మడతేసిన జగన్**

**మూడు రాజధానులంటూ రైతులకు హింసలు**

**మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్**



**న్యూఢిల్లీ,ఏప్రిల్2** :ఎన్నికలకు ముందు ఏకైక రాజధాని అమరావతి అని చెప్పిన జగన్.. గెలిచిన ఆర్నెళ్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా చేశారని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ప్రపంచంలో మూడు రాజధానుల విధానం ఎక్కడా విజయవంతం కాలేదని చెప్పారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలంతా కలిసి హైదరాబాద్‌ను నిర్మించుకున్నారని, అయితే, రాజధాని లేకుండా ఏపీని విభజించారని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని అమరావతిని ఎంపిక చేశామని, 2014లో వైకాపా సహా అన్ని పార్టీలు దీనికి అంగీకరించాయన్నారు. రాజధాని కోసం 58 రోజుల్లో 35 వేల ఎకరాల భూమిని రైతులు ఇచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను, మహిళలను దారుణంగా హింసించారు. రైతులు 1,600 రోజులకుపైగా పోరాడారు. ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని గత ఎన్నికల్లో మళ్లీ చెప్పాం. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో ప్రజలు విజయం కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విశాఖ ఎంపీ గెలిచారు. జగన్ చెప్పిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌లోనే మా ఎంపీ గెలిచారు. ప్రజలంతా అమరావతే ఏకైక రాజధాని అని మద్దతు పలికారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. బిల్లుకు ఒక్క పార్టీ మినహా అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ విజయం అమరావతి రైతులదే అని లోకేశ్ అన్నారు.

# అమరావతికి చట్టబద్ధత దక్కడం అభినందనీయం

**ఈ విజయం రాజధాని రైతులదే అన్న చంద్రబాబు**

**ఎక్స్ వేదికగా స్పందించిన సిఎం**

అమరావతి,ఏప్రిల్2 : పార్లమెంట్ ఉభయ సభల్లో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై తన ఎక్స్ ఖాతా వేదికగా గురువారం సీఎం చంద్రబాబు స్పందించారు. ఈ విజయం అమరావతి రైతులకు అంకితం ఇస్తున్నట్లు టీడీపీ జాతీయ అధ్యక్షుడు ప్రకటించారు. రాజధాని కోసం వారు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివి అంటూ రైతులపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అమరావతి ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. రాజధానిపై ఇక ఎలాంటి అనుమానాలకు, చర్చలకు తావు లేదన్నారు. పార్లమెంట్‌లో ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026 ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకం అని ఆయన అభివర్ణించారు. ఈ బిల్లు ద్వారా ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని.. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికి గర్వకారణమని ఏపీ సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతి ప్రస్థానంలో ప్రతీ అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారన్నారు. 2015లో రాజధానికి శంకుస్థాపన.. 2025లో పునర్నిర్మాణం... ప్రధాని మోదీ చేతుల మీదుగానే జరిగిందని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేసుకున్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు హోంశాఖ మంత్రి అమిత్ షా పూర్తిగా సహకరించారని వివరించారు. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎదుర్కొన్న చీకటి రోజులకు ఇది ముగింపు అని సీఎం చంద్రబాబు వివరించారు. పీ ప్రగతికి ఈ నిర్ణయం కొత్త నాంది అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీకి గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని ఆయన చమత్కరించారు. దేశానికే అద్వితీయమైన భవిష్యత్ నగరంగా అమరావతి నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# అమరావతిలో రైతులో సిఎం చంద్రబాబు భేటీ





**మొదటి పేజి తరువాయి..**

పార్టీలూ బిల్లుకు మద్దతిచ్చాయి. అమరావతితో నాకు చాలా ఎమోషన్ ఉంది. కుట్రలు, విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కొని రాజధాని సంపాదించుకున్నాం. జగన్ మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. రాజధానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. ఇది రాజధాని కాదు.. ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం. కుట్రలు, విధ్వంసకర పరిస్థితుల్లో రాజధాని సంపాదించుకున్నాం. అమరావతికి గెలుపే తెలుసు.. ఓటమి అంటే ఏమిటో తెలియదు. మీ ఐకమత్యంతో రాజధానిని గెలుచుకున్నాం. అమరావతి చరిత్రలో మీ ప్రతాపం, పట్టుదల చూపించారు. చరిత్ర ఉన్నంతవరకు అమరావతి ఉంటుందని చంద్రబాబు అన్నారు.

# వేసవిలో పశుసంరక్షన మార్గదర్శకాలు పాటించాలి

**మొదటి పేజి తరువాయి..**

అయన సూచనలు జారీ చేశారు. పశుపోషకులు క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఈ విషయంలో పశు సంవర్ధక క్షేత్ర స్థాయి సిబ్బంది ఎల్లవేళలా జారీ చేసే సూచనలు పాటించి మేలైన పశువుల యాజమాన్యం సాధించాలని ఆయన తెలిపారు. శువులకు పరిశుభ్రమైన నీటి తొ÷-టటెలలో చల్లని తాజా అయిన మంచినీరు ఉదయం తెల్లవారుజామునే అందేవిధంగా జాగ్రత్తలు పాటించి పనిచేయాలని పశు పోషకులకు సూచించారు. ÷సామూహిక నీటి తొ÷-టటెలను ఏర్పాటు చేయాలి. ఈ అంశాన్ని పంచాయతీరాజ్ సిబ్బందికి తెలపాలన్నారు. ఎక్కువగా పశువులు సంచరించే ప్రదేశాలను గుర్తించి అక్కడ నీటి తొ÷-టటెలు ప్రణాళిక ప్రకారం పెట్టాలన్నారు. పశువుల యాజమాన్యంలో పంచాయతీ గ్రామీణ నీటిపారుదల శాఖలు అనుసంధానంతో పని చేయాలన్నారు.నీటి తొట్టెల ఏర్పాటులో స్వచ్ఛంద సేవాసంస్థలు దాతల సహకారం తీసుకుంటే ఎక్కువ మేలు జరుగుతుందని చెప్పారు. శువులకు మేతను చిన్న చిన్న ముక్కలుగా చేసి అందించాలి. ఎండ తక్కువగా ఉన్నప్పుడు మేతను తినిపించుకోవాలి. పశువుల మేత యాజమాన్యం పాటించడం వలన పశువుల్లో జీర్ణశక్తి అభివృద్ధి జరిగి రోగనిరోధకం పశువులు సాధిస్తాయని అప్పుడు ఎక్కువ ఉత్పత్తులు పశువుల ద్వారా పొందవచ్చున్నారు. మేతలో ఖనిజాలు లవణాల మిశ్రమాలు ఎక్కువగా ఉండాలన్నారు. అంటే 30 నుండి 50 గ్రాములు ఉండేలా చూడాలన్నారు. పశువులను ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే వదలాలన్నారు. పశువులు షెడ్డులకు వచ్చిన తదుపరి చల్లని వాతావరణంలో పరిశుభ్రమైన నీటిని పొందేలా చూడాలన్నారు. పశువుల షెడ్డులు తూర్పు పడమరల దిశగా నిర్మించాలి. గేదెల పాకల పైకప్పు అనేది తరుచూ నీటితో తడుపుతూ పశువులు అధిక ఉష్ణోగ్రతలకు లోను కాకుండా చూడాలి. సంకరజాతి పశువుల షెడ్డులలో తప్పనిసరిగా స్ప్రింకలేర్స్ ఫ్యాన్ లు అమర్చుకోవాలి. సూర్యోదయం ముందుగా మరియు సూర్యోదయం తదుపరి మాత్రమే పశువుల నుండి పాల సేకరణ జరపాలి. ఉష్ణోగ్రత అప్పుడు తక్కువగా ఉండడం వలన పశువులు ఎక్కువ ఒత్తిడికి లోనుకాకుండా పాలను ఎక్కువ ఇస్తాయని చెప్పారు. అధిక వేడి నుండి రక్షించుకొనుటకు షెడ్ల చుట్టూ గొనె సంచులను తడిపి అమర్చాలన్నారు. సంచులపై ఆరగా ఆరగా నీటిని చల్లాలన్నారు. పశువుల రవాణా చల్లని వేళల్లో మాత్రమే జరపాలి. పశువులకు ప్రతీ 6 గంటలకు ఒకసారి త్రాగునీరు మేతను తప్పకుండా అందించాలి. పశువులు వేగంగా శ్వాస తీసుకోవడం నోటి నుండి చొంగ వేయడం ఆహారంపై ఆసక్తి కోల్పోవడం నిస్సత్తువుగా కనపడడం నీరు అధికంగా త్రాగడం వంటి లక్షణాలు కనిపిస్తే అధిక ఉష్ణోగ్రత ఒత్తిడి లక్షణాలుగా పరిగణించాలని పశుపోషకులకు అయన సూచించారు. ఇటువంటి లక్షణాలు కనపడిన వెంటనే పశువులను పోషకులు చల్లని నీటితో తడిపి తమ గ్రామం లోని పశు వైద్యులను సంప్రదించాలన్నారు. సంచార పశుఆరోగ్య సేవల వాహనాలను అత్యవసర సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వేసవిలో పశువుల యాజమాన్యంపై తీసుకునే జాగ్రత్తలను తప్పకుండా పశు సంవర్ధక శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది పశుపోషకులకు క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి ప్రత్యేక పర్యవేక్షణ చేసి తెలపాలని ఈ సందర్భంగా నాయుడు కోరారు.

--------

# అమరావతికి ఆమోదముద్ర

**మొదటి పేజి తరువాయి..**

పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు.

ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

## అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం

**మొదటి పేజి తరువాయి..**

విజయోత్సవాన్ని జరుపుకోవాలి' అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. లోక్‌సభ అనంతరం రాజ్యసభలోనూ బిల్లు నెగ్గడంతో రాజధానిగా అమరావతికి ఇక ఎదురులేదని, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించ దగ్గ శుభపరిణామమని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆంధప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ అమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుంది. లోక్‌సభలో ఈ బిల్లుకు మద్దతు తెలియజేసిన ఇతర పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు. అమరావతికి చట్టబద్ధత లభించడం జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు గొప్ప గుణపాఠం నేర్పిస్తారు.

## జగన్‌కు గౌరవం ఉంటే క్షమాపణలు చెప్పేవారు

**మొదటి పేజి తరువాయి..**

బెంబేలెత్తిపోయారన్నారు. 2024లో ఎన్డీయే కూటమికి అత్యధిక మెజార్టీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. కర్నూలులో హైకోర్ట్ ఏర్పాటుకు గత ప్రభుత్వ పాలనలో తీర్మానం చేశారా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో చట్టం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ ఇస్తారని తెలిపారు. అమరావతి నుంచి పూచిక పుల్ల కూడా కదిలించలేరని ఆనాడే చెప్పానని తెలిపారు. పరిజ్ఞానం లేకుండా ఎ÷-లాన్ బి అంటూ మాట్లాడే మాటలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## అమరావతి బిల్లు పాస్ కావడం..

**మొదటి పేజి తరువాయి..**

ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం పట్ల ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. గురువారం అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. రాజధానిపై ఉన్న గందరగోళానికి తెర దించుతూ అసెంబ్లీ చేసిన తీర్మానానికి కేంద్రం చట్టబద్ధత కల్పించడం సంతోషంగా ఉందన్నారు. రాజధాని అమరావతిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొందామని అనుకున్నామన్నారు. ఇలాంటి తరుణంలో మూడు రాజధానులు పేరుతో వైసీపీ గందరగోళానికి తెర తీసిందని రామకృష్ణ గుర్తు చేసుకున్నారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంతో ఇకపై రాష్ట్రంలో ఎటువంటి గందరగోళం ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తాము సైతం పూర్తిగా సహకరిస్తామని ఈ సందర్భంగా ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ స్పష్టం చేశారు.

## ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభ.



**పెగడపల్లి, ఏప్రిల్ 02 (చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలో ప్రజపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ జీపీ సెక్రటరీ, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్,రెవిన్యూ శాఖ విలేజ్ జిపిఓ విద్యుత్ శాఖ జేఎల్ఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఆసవర్కర్లు మహిళా సంఘాల సీఈవో లు అంగన్వాడీ టీచర్స్ మహిళలు గ్రామప్రజలు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నారు.



## ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**మొదటి పేజి తరువాయి..**

దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

**మొదటి పేజి తరువాయి..**

చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధప్రదేశ్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## అమరావతిని సకాలంలో పూర్తి చేసి చూపాలి

**మొదటి పేజి తరువాయి..**

ప్లాంట్ ను ముగిసిన అధ్యాయం చేశారని అన్నారు.బిల్లు పెట్టడం కాదు.. సమయానికి అమలు చేసి చూపించాలని అన్నారు. ఏపీ తెలంగాణ మధ్య రూ. లక్షా 47 వెల కోట్ల ఆస్తుల పంపకాలు జరగలేదని అన్నారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలు ఆడుకుంటోందని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం నిలబెట్టుకోలేదని..రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వలేదని అన్నారు . రాజకీయ అవసరాల కోసమే ఏపీకి విభజన హామీలు అమలు చేస్తున్నారని.. తెలంగాణకు మాత్రం మొండి చెయ్యి చూపిస్తున్నారని అన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

**మొదటి పేజి తరువాయి..**

ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ఫ్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

## పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ పూర్తి

**మొదటి పేజి తరువాయి..**

ట్వీట్ చేశారు. 'ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయ్యింది. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1,372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు అభినందనలు. దీనికి సహకరించిన కేంద్ర సంస్థలు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డి-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించాం. డయాఫ్రం వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు వేగవంతం అవుతాయి. ఇప్పటికే ప్రకటించినట్లు అన్ని పనులు పూర్తి చేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితమిస్తాం' అంటూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# మౌలిక వసతుల విస్తరణ & కొత్త ప్రాజెక్టులు



- కీలక రైల్వే ప్రాజెక్టులు వేగంగా పురోగమిస్తూ, జనవరి 2026 నాటికి 380 కి.మీ. పైగా డబుల్ లైన్ పూర్తి చేయబడింది
- గౌరవ ప్రధాన మంత్రి గారు రూ.1,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభాలు నిర్వహించారు
- భద్రత & ఆపరేషనల్ ప్రతిభ (Safety & Operational Excellence)
- ప్రమాదాలను నివారించిన సిబ్బందికి DRM భద్రత అవార్డులు ప్రదానం చేయబడ్డాయి
- ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సిలాఖ్‌జోరి--కొరాపుట్ విభాగంలో భద్రత తనిఖీలు నిర్వహించారు
- సాంకేతికత & నవీనత (Technology & Innovation)
- విశాఖపట్నం స్టేషన్‌లో AI ఆధారిత రైల్ రోబోకాప్ "యాజ అర్జున్" ప్రవేశపెట్టబడింది
- ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా నేరస్తులను గుర్తించి పట్టుకునే విధానం విజయవంతమైంది
- WAP-7 లోకోమోటివ్‌లపై ప్రకటన ఒప్పందాలు ప్రారంభించబడ్డాయి
- విశాఖపట్నంలో 220 LED స్క్రీన్‌లు, విజయనగరంలో 24 స్క్రీన్‌లు ఏర్పాటు చేయబడ్డాయి
- సాధనలు & మైలురాళ్లు (Achievements & Milestones)
- మొత్తం సామర్థ్యానికి సంబంధించిన షీల్డ్‌తో పాటు 14 ఉత్తమ సామర్థ్య అవార్డులు అందుకున్నది
- 17 మంది ఉద్యోగులు విశిష్ట రైల్ సేవా పురస్కార్-2025 అందుకున్నారు; 54 మంది ఉద్యోగులు రైల్ సేవా పురస్కార్ పొందారు
- మొత్తం ఆదాయం ?10,000 కోట్లకు మించి నమోదు చేసి బలమైన వృద్ధి సాధించింది
- భారత్ స్కౌట్స్ & గైడ్స్‌కు చెందిన 6 మంది కేడెట్లు రాష్ట్రపతి అవార్డులు అందుకున్నారు

### సంక్షేమం, మానవ వనరులు & సామాజిక కార్యక్రమాలు

- మహిళా సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి
- ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి
- దివ్యాంగుల సేవలపై అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి
- మహిళా సాధికారత (Women Empowerment)
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం--రాయగడ



మధ్య గుంటూరు--రాయగడ ఎక్స్‌ప్రెస్‌ను పూర్తిగా మహిళా సిబ్బంది నడిపారు

- 56 మంది మహిళా ఉద్యోగులను వారి సేవలకు గాను సత్కరించారు

# మహనీయుల విగ్రహాలు కాపాడుకుందాం

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 2 చట్టం ప్రతినిధి :** ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మహనీయుల విగ్రహాల రక్షణకు నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామ కృష్ణ గారి యొక్క ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ గారు వారి యొక్క సిబ్బందితో కలిసి పటిష్ట చర్యలు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారు నూజి వీడు డీఎస్పీ శ్రీ కె.వి.వి. ఎన్.వి. ప్రసాద్ గారి యొక్క ఆదేశాలపై ఆగిరిపల్లి మండలం లో పోలీసులు భద్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. నూజివీడు రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. రామ కృష్ణ గారి యొక్క ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ వారి సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో పర్యటించారు.

ఆగిరిపల్లి మండలంలోని పలు గ్రామాల్లోని ప్రముఖులు యొక్క విగ్రహాలను పోలీసులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా విగ్రహ కమిటీ సభ్యులతో సమావే శమై, విగ్రహాల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్త లపై అధికారికంగా నోటీసుల ద్వారా పలు సూచనలు చేశారు.

సిసి కెమెరాల ఏర్పాటు విగ్రహాల వద్ద నిరంతర నిఘా ఉంచేందుకు తప్పని సరిగా సిసి కెమెరా లను ఏర్పాటు చేయాలని, అవి పని చేసే స్థితిలో ఉండేలా చూడాలని సూచించారు.

రాత్రి సమయాల్లో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా విగ్రహాల పరిసరాల్లో మెరుగైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మహనీయుల విగ్రహాల పట్ల గౌరవాన్ని చాటుతూ, ఆ పరిసరా లను ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచు కోవాలని కమిటీ సభ్యులకు తెలిపారు. విగ్రహాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు సంచరించ కుండా స్థానిక యువత మరియు కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



మహనీయుల విగ్రహాలకు ఎటువంటి నష్టం కలగకుండా చూడటం మనందరి బాధ్యత అని, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా విగ్రహాలను అగౌరవ పరిచినా లేదా ధ్వంసం చేసినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ గారు హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిం చాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

# సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో నడవాలి..





### కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షులు గౌని వెంకన్న

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02,(చట్టం న్యూస్) :** దండేసి దండం పెడితే సరిపోదు సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో నడవాలని కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గౌని వెంకన్న అన్నారు. గురువారం సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి పాపన్న సెంటర్లోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి మరియు సంఘం కార్యాలయంలోని పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్నని యాది చేసుకోవడమే కాదు వారి అడుగుజాడల్లో నడవడమే వారికిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. పాపన్న జీవిత విశేషాలు, వారి గొప్పతనం చెప్పుకుంటూ పోతే సరిపోదని కష్టజీవుల రాజ్యం కోసం పోరాడాలని సూచించారు. మన రాజ్యాంగంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం సాధించాలని చెప్పుకున్నప్పటికీ 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. పేదరికం మరింత పెరుగుతుందని ధనవంతులు మరింత ధనవంతులుఅవుతున్నారని కుల పీడన, అసమానతలు పట్టిపీడిస్తున్నాయని అగ్రకుల దూరహంకారాలు రోజు రోజుకు పెచ్చు మీరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ కులం అని చిన్న చూపు చూడడం, గుడిలోకి రానీయకపోవడం నేటికీ కొనసాగు తున్నాయని అన్నారు. ఇక రాజకీయ రంగంలో కోటీశ్వరులదే పైచేయని మామూలు వాళ్లు ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితి లేదని ఇలాంటి స్థితిలో అంబేద్కర్ రాజ్యాంగం లో మనకు కల్పించిన హక్కుల కోసం పోరాడాలని సూచించారు. కూలీలు, రైతులు, శ్రామికుల తరపున నిలబడాలి కలబడాలి. శ్రామిక రాజ్యం స్థాపన కోసం, సామ్యవాద సాధన లక్ష్యంగా అడుగులు వేయాలని కోరారు. అదే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలుగీత కార్మిక సంఘం నాయకులు శీలం సత్యనారాయణ, రెడ్డి మల్ల శ్రీనివాస్, మేకపోతుల అంజయ్య, గుండ గాని లింగయ్య, గాదె నాగేశ్వరరావు,దొమ్మటి సోమయ్య, గుండ్ల యాకన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషా ప్రేమికునికి మరో పురస్కారం - ఆచార్య రామకృష్ణకు నేపాల్ వారి మాతృ భాషా రత్న పురస్కారం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 2,( చట్టం బ్యూరో) :** స్థానిక ప్రముఖ సాహితీ వేత్త, ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ కు "శబ్ద ప్రతిభా బహు క్షేత్రీయ ఫౌండేషన్, నేపాల్ " వారు మాతృ భాషా రత్న అవార్డు ను ప్రదానం చేశారు. కవిగా, రచయితగా ,వక్తగా , పరిశోధకునిగా బహుముఖీన మైన ప్రజ్ఞ కనబరుస్తూ మాతృ భాషా వికాసానికి ఆయన చేస్తున్న సేవలను, కృషిని గుర్తించి ఈ అవార్డు ను ప్రకటించినట్లు శబ్ద ప్రతిభా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆనంద్ గిరి మాయుల్, కార్యదర్శి మంజు ఖారే ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య ఉమేష్ కుమార్ ఆచార్య కలువకుంట రామకృష్ణ కు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఆచార్య రామకృష్ణ గతంలో భారత్ భాషా భూషణ్, ఇందిరా గాంధీ ఎన్ ఎస్ ఎస్ జాతీయ అవార్డు, అలిశెట్టి స్మారక పురస్కారం, తెలుగు తేజం పురస్కారం తదితర అనేక పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సాహితీ వేత్తలు డాక్టర్ నలిమెల భాస్కర్, డాక్టర్ గంద్ర లక్ష్మణ్ రావు, అన్నవరం దేవేందర్, కొత్త అనిల్ కుమార్, గాజుల రవీందర్, గాజోజు, కె ఎస్ అనంతా చార్య, నంది శ్రీనివాస్ వీరికి అవార్డు రావడం వర్తమాన కవులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు విభాగం అధ్యక్షుడు బూర్ల చంద్ర శేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ప్రకాష్, టి జి సి జి టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సత్య ప్రకాశ్, వైస్ ప్రిన్సిపల్స్ నితిన్, రాజయ్య , హర్జోత్ కౌర్ వీరికి ఈ అవార్డు రావడం పట్ల



హర్షం వెలిబుచ్చుతూ , అభినందనలు తెలియజేశారు.

# జయ జయధ్వనులతో అమరావతికి స్వాగతం



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 2 చట్టం ప్రతినిధి :** పార్లమెంట్ లోను రాజ్యసభలను అమరావతికి చట్టబద్ధత కల్పించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ప్రయత్నించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయు నారా చంద్రబాబుకి ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఆగిరిపల్లి తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు జేజేలు కొట్టారు. సాయంత్రం ఆగిరిపల్లి తెలుగుదేశం స్థూపం వద్ద నుండి ర్యాలీ చేసుకుంటూ ఆగిరిపల్లి పురవీధులలో ర్యాలీ నిర్వహించి హై స్కూల్ కూడలి నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం బస్టాండ్ సెంటర్ నందు కల బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మరల తెలుగుదేశం స్థూపం వద్దకు వచ్చి ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆగిరిపల్లి టౌన్ తెలుగుదేశం అధ్యక్షుడు పామర్తి నరసయ్య మండల నాయకులు నక్కన బోయిన వేణు ,చిట్టినేని శివరామకృష్ణ, మడుపల్లి గోపాల్, మాదల సత్య కుమార్ ,మరియు సీనియర్ నాయకులు చాన్ భాషా ఎస్ ఎస్ బాబు ఖాదర్ భాషా,కాజా కిషోర్ ,బోనం శ్రీనివాస్, బెజవాడ శ్రీనివాస్, దుప్పల సీతయ్య, గుని శెట్టి సత్యనారాయణ బిజెపి నాయకులు నరసింగపాలెం పాలెం మాజీ సర్పంచ్ ఎర్రబాబు, ఆగిరిపల్లి మండల బిజెపి అధ్యక్షుడు సంగా రంగారావు ,జనసేన అధ్యక్షుడు ముక్కు మహేష్, షేక్ హుస్సేన్, మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 2,( చట్టం బ్యూరో ) :** లిబోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా నిర్మించిన ఇంటికి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,నిరుపేదలకు సొంత ఇళ్ల కలను నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా గ్రామానికి చెందిన సాగరం నాగరాజు--ఉమ కుటుంబం తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకున్నారు,ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య గారి ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా జరిగిన గృహ ప్రవేశ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషిని కుటుంబ సభ్యులు కొనియాడారు,సొంత ఇల్లు కలగడానికి ఎమ్మెల్యే గ్రామానికి చేసిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జోగు శంకర్,గోల్కొండ సూరి,మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,ఏనుగుల అనిల్ కుమార్ మరియు గ్రామ కార్యదర్శి మిరుదొడ్డి శ్రీనివాస్,కారోబార్ సుమన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బూరుగు పల్లిలో గ్రామసభ



**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 2,( చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండలంలోని బూరుగు పల్లి లో గ్రామంలో గ్రామ సభ కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి పెంచాల సౌమ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని అనేక కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య ,వార్డు సభ్యులు పేరుక గౌతమి, అక్కరాజు తిరుపతి, అతికం రాజశేఖర్ గౌడ్,కొలువుల మల్లేశం,కల్లేపల్లి మమత,బరిగే రాధా,అధికారులు, ప్రజలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్.....చపలచిత్త రాజకీయాలు !

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

## మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్2** : పసిడి ప్రియులకు శుభవార్త. పశ్చిమాసియా యుద్ధం కారణంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉంటాయోనని భయాందోళన చెందుతున్న తరుణంలో మగువలకు తీపికబురు. నిన్నటి రోజున భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా తగ్గాయి. పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో భారీ ఊరట లభించింది. తులం గోల్డ్‌పై రూ.1,530 తగ్గగా.. కిలో వెండిపై రూ.5,000 తగ్గింది. తులం గోల్డ్‌పై రూ.1,530 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,51,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గడంతో రూ.1,38,800 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,440 తగ్గడంతో రూ.1,13,570 దగ్గర ట్రేడ్ అవుతోంది. సిల్వర్ ధర కూడా భారీ దిగొచ్చింది. గురువారం కిలో వెండిపై ఏకంగా రూ.5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ.2,55,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, బెంగళూరులో మాత్రం కిలో వెండి ధర రూ.2,50, 000 దగ్గర అమ్ముడవుతోంది.

## రాష్ట్రప్రజలకు కెసిఆర్

### హనుమత్ జయంతి శుభాకాక్షలు

**హైదరాబాద్,ఏప్రిల్2** : రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రమూర్తి భక్తుడుగా, బలం, జ్ఞానం, వాక్చాతుర్యం అన్నీకలిసి, అరుదైన వ్యక్తిత్వం కలిగిన జ్ఞానిగా, హిందూ పురాణాలు హనుమంతుడిని కీర్తిస్తాయని కేసీఆర్ తెలిపారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్టు అంజనీ సుతుడు జ్ఞానినాం అగ్రగణ్యం., అంటే జ్ఞానుల్లో అత్యున్నతుడు..అని కేసీఆర్ పేర్కొన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు అన్నట్టు 'న వాక్యదోషం నచ అపశబ్దం'..అంటే., ఎటువంటి దోషాలు లేని భాషతో, ఉచ్చారణతో, వ్యాకరణం మీద పట్టుతో వాక్ శుద్ధితో ప్రసంగించే గొప్ప వక్త హనుమంతుడు అని కేసీఆర్ కొనియాడారు. ధర్మరక్షణ కోసం, తాను నమ్మిన శ్రీ రామునికి తన శక్తినంతా ధారపోసి, ఎటువంటి ప్రతి ఫలాపేక్ష లేకుండా, ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలమీద మోసిన బలశాలి, వినయానికి ,విజయానికి మార్గదర్శి, మృదుస్వభావి శ్రీ ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు. జ్ఞానం వాక్చాతుర్యం బలం భక్తి వినయం అన్నీ కలెగలిసిన సంపూర్ణ వ్యక్తిత్వం హనుమంతుడికే సాధ్యం అన్నారు. వారి ఆచరణ ఎల్లకాలం ఆదర్శనీయమని, నేటి యువతరానికి ఆచరణీయమని కేసీఆర్ తెలిపారు. ఆదర్శవంతమైన ఆలోచనలతో, దూరదృష్టితో, తమ జీవితాలను తీర్చిదిద్దుకునే శక్తిని హనుమంతుడు రాష్ట్ర ప్రజలకు అందించాలని, ప్రగతి తిరిగి పుంజుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని కేసీఆర్ ప్రార్థించారు.

# చికెన్ బంద్‌తో దిగివచ్చిన పౌల్ట్రీలు

### డిమాండ్లు అంగీకరించినట్లు ట్రేడర్స్ వెల్లడి

వరంగల్,ఏప్రిల్2 : చికెన్ సెంటర్ల బంద్ విజయవంతమైంది. బంద్ దెబ్బకు పౌల్ట్రీ కంపెనీలు దిగివచ్చాయి. బర్డ్ ధరను రూ.185 నుంచి రూ.125కి తగ్గించాయి. చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఇచ్చే మార్జిన్‌ను గతంలో మాదిరిగానే కిలోకు రూ.15, ఆ పైన మార్జిన్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. దీనితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చికెన్ సెంటర్ల నిర్వా హకులు బంద్‌ను విరమించుకోవాలని నిర్ణయించు కున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. బంద్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. బంద్‌ను విజయవంతం చేసినందుకు చికెన్ సెంటర్ల నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్కరోజు చికెన్ సెంటర్ల బంద్‌తో నాటు కోళ్లకు డిమాండ్ పెరిగింది. బ్రాయిలర్ కోళ్ల అమ్మకాలు లేకపోవడంతో మాంసం ప్రియులు నాటు కోళ్లను ఎక్కువగా కొనుగోలు చేసారు. దీంతో వీరు కూడా ధరలు పెంచి అమ్మారు. నాటు కోడి రేటు ఎక్కువగా ఉంటుంది కనుక సాధారణ రోజుల్లో వీటి అమ్మకాలు తక్కువగా ఉంటాయి. నాటు కోళ్లను ఇష్టపడేవారు మాత్రమే వీటిని కొనుగోలు చేస్తారు. బంద్‌తో నాటు కోళ్ల పెంపకం దారులు వీటిని మార్కెట్‌కు తరలించారు. సాధారణ ధరకన్నా కాస్త ఎక్కువైనా కొనుగోలు చేశారు. చికెన్ సెంటర్ల బంద్‌తో మాంసం విక్రయాలు కూడా 20 నుంచి 25 శాతం పెరిగినట్లు మాంసం విక్రయదారులు తెలిపారు. బుధవారం నుంచి చికెన్ సెంటర్ల బంద్ జరుగుతున్న దృష్ట్యా ముందే మేల్కొన్న మాంసం విక్రయదారులు కాస్త ఎక్కువగానే జీవాలను కోసి ఉదయం నుంచే సిద్ధంగా ఉంచారు. చికెన్ అమ్మకాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా మాంసం కొనుగోలు చేయడానికి ఎక్కువ మంది మొగ్గు చూపారు. చికెన్ సెంటర్ల బంద్‌లో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహా ధర్నాలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చికెన్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు. తమ డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని నినాదాలు చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసు కోవాలని, విధాన పరంగా చికెన్ ధరలు, కమిషన్ మార్జిన్ ధరలు నిర్ణయించాలని, చిల్లర చికెన్ వ్యాపారులు లేకుండా చేయాలని పౌల్ట్రీ కంపెనీలు చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.

## కనుముక్కుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా పెద్దకోట నర్సిరెడ్డి

**భూదాన్ పోచంపల్లి ; ఏప్రిల్ 02 (చట్టం ప్రతినిధి) :** మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీవిజయవంతంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా చిన్నకోట సతీరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులుగా పెద్దకోట నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కుంబం రఘుగౌడ్ మరియు మంచాల లింగయ్య ఎంపికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా కట్కూరి తిరుమలేష్ గౌడ్, కోశాధికారిగా మంటిపల్లి రాములుయాదవ్ బాధ్యతలు స్వీకరించగా, సహాయ కార్యదర్శులుగా చుక్క బాబు, కందాడిమల్లారెడ్డినియమితులయ్యారు.సభ్యులుగా ముదిగొండ రాములు, కలకొండ వెంకటేష్, కొత్త యాదయ్య యాదవ్ ఎంపికయ్యారు.యువత అధ్యక్షులుగా చుక్క చైతన్య, ఉపాధ్యక్షులుగా మంతిపల్లి శ్రీధర్ యాదవ్ నియమితులయ్యారు. మంచాల బానుతేజ్, చుక్క మనోజ్ ,ముదుగొండ మల్లేశ్, కట్కూరి రంజీత్ గౌడ్ , ఎర్రా మధుయాదవ్, ముడిగొండ శ్రీను,షేక్ నజీర్ ఎంపికయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేశంయాదవ్ సర్పంచ్ చుక్క శోభ శంకరయ్య, పాక జంగయ్య యాదవ్ ,కుసుకుంట్ల కొండల్ రెడ్డి, పడమటి శ్రీనివాస్ రెడ్డి,పాక రమేష్ యాదవ్, దరెడ్డి ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .



## పొడి చెత్త తడి చెత్త పై విద్యార్థులకు అవగాహన..



**నార్పల ఏప్రిల్ 2, (చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పొడి చెత్త తడి చెత్త పై అవగాహన కల్పించారు. స్వచ్ఛ రథం ప్రతి గురువారం ఒక పాఠశాల వద్దకు పంపించి పొడి చెత్త, తడి చెత్త సేకరణ చేసి, ఏవిధంగా చెత్త సంపద కేంద్రాలలో నిలువ చేసి సేంద్రియ ఎనువులను తయారు చేస్తారు అనే విషయాలపై విద్యార్థులకు, అవగాహన కల్పించి ఇండ్లలోని చెత్త ఎక్కడంటే అక్కడ పడవేయకుండా ఇంటి వద్దకు వచ్చే పంచాయితీ చెత్త వాహనాల్లోనే తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా వేయాలని, అదేవిధంగా మన ఇండ్లలోని ఇనుము, ప్లాస్టిక్ వాటర్ బాటిల్, తదితర వస్తువులను స్వచ్ఛరథంలో ఇస్తే వాటిని విలువ కట్టి నిత్యవసర వస్తువులు అందచేస్తారని తల్లిదండ్రులకు తెలపాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వచ్ఛరథం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..




## నెలాఖరుకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

### పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
### మంత్రి పొంగులేటి స్పష్టీకరణ

**రంగారెడ్డి,ఏప్రిల్2 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం రెండో విడతకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మితాయిపల్లి పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పథకంపై స్పష్టతనిచ్చారు. ఈ నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించారు. చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని.. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితాపై అధికారులు కసరత్తు పూర్తి చేయనున్నారు.

.తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, కోటి మంది మహిళలను 'కోటీశ్వరులుగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇది ప్రజలకు భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరుస్తుందని వివరించారు. భూమి రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం అన్నారు.

## బోయినిపల్లి మండల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 2 ,(చట్టం బ్యూరో) :** తొలి తెలుగు బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వివిధ కులాల వారిని సైన్యంగా చేసుకొని నిజాం రాజుల నిరంకుశత్వానికి చరమగీతం పాడాలని ఔరంగజేబును ఓడించి గోల్కొండ కోటను జయించిన వీరునిగా పాపన్న గౌడ్ చరిత్ర కెక్కారు.. పాపన్న గౌడ్ ని స్ఫూర్తిగా తీసుకొని బహుజనులు కూడా రాజ్యాపాలన చేయాలని మండల కోశాధికారి మెరుపుల గంగాధర్ గౌడ్ అన్నారు. మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు కొండ కనకయ్య గౌడ్, మంద ఆంజనేయులు గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, గుంటి శంకర్, పిట్టల రమేష్, మాడిశెట్టి శ్రీనివాస్, బొజ్జ లచ్చయ్య, బొడ్డు రాజలింగం, పెగర్ల తిరుపతి, కట్ట నర్సింగం. బాలసాని శ్రీకాంత్ గౌడ్, పాల్గొన్నారు

## నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన కేసేపల్లి,విద్యార్థి



**నార్పల ఏప్రిల్ 2,(చట్టం) న్యూస్ :** నార్పల మండలం కేసేపల్లి గ్రామంలో జరిగిన ఒక సంఘటన నిజాయితీ, సామాజిక బాధ్యతకు ఆదర్శంగా నిలిచింది. రెండు రోజుల క్రితం బ్యాంక్ ఆఫ్ బరోడా సమీపంలోని రోడ్డుపై లక్ష్మీనరసింహులు అనే విద్యార్థికి నగదు దొరికింది. పెద్ద మొత్తం కావడంతో వెంటనే తన దగ్గర ఉంచుకోకుండా, ఆ డబ్బులను తన ఉపాధ్యాయుడు శాంత ప్రకాష్ రెడ్డికి అప్పగించడం విశేషం.
విద్యార్థి చూపిన నిజాయితీని అభినందించిన ఉపాధ్యాయుడు శాంత ప్రకాష్ రెడ్డి, వెంటనే ఈ విషయాన్ని నార్పల పోలీస్ స్టేషన్ ఎస్సై సాగర్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు తక్షణమే చర్యలు చేపట్టి, డబ్బు ఎవరిది అనే విషయంపై పూర్తి స్థాయిలో విచారణ ప్రారంభించారు. వివిధ ఆధారాలు, సమాచారం సేకరించి, ఆ డబ్బు జుల కాల్వ రవీంద్ర అనే వ్యక్తిదని నిర్ధారించారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సాగర్ చేతుల మీదుగా నగదును బాధితుడు రవీంద్రకు అందజేశారు. పోగొట్టుకున్న డబ్బు తిరిగి దొరకడంతో రవీంద్ర ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థి లక్ష్మీనరసింహులు, ఉపాధ్యాయుడు శాంత ప్రకాష్ రెడ్డి, పోలీసులకు కృతజ్ఞత తెలిపారు.

## భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

**అక్రమాలకు ఇక చెక్ : పొంగులేటి**

రంగారెడ్డి,ఏప్రిల్2 : రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం వితాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.

# ప్రజల ప్రాణ భద్రతే మా ప్రధాన లక్ష్యం...

- **తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్.**
- **రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ.**

**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్,ఏప్రిల్ 2 (చట్టం న్యూస్) :** ప్రజల ప్రాణ భద్రతే మా ప్రధాన లక్ష్యం అని తొరూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని చర్లపాలెం, చీకటయపాలెం, హరిపిరాల గ్రామాల్లో మరియు మున్సిపాలిటీ పరిధిలోని 10, 11 వ వార్డులలో పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్, సీఐ గణేష్, ఎస్సై గొల్లమూడి ఉపేందర్ ఆధ్వర్యంలో మూడు గ్రామాలను ఎంపిక చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలతో చర్లపాలెం గ్రామంలోర్యాలీ చేపట్టి ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై సూచనలు చేశారు.

**పోలీసులు చేసిన ముఖ్య సూచనలు:**

- ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.
- హెల్మెట్ లేనిదే గ్రామంలోనికి ప్రవేశం లేదు (నో హెల్మెట్ నో ఎంట్రీ).
- వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వినియోగించకూడదు.
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- వేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఈ సందర్భంగా డిఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుంది. హెల్మెట్ ధరించడం ద్వారా



ప్రాణాలను రక్షించుకోవచ్చు. వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ ఉపయోగించడం ప్రమాదకరమని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది.

# అమరావతి శాశ్వత రాజధాని






## జిల్లా టిడిపి నాయకులు అలం వెంకట నరసానాయుడు...

**నార్పల ఏప్రిల్ 2, (చట్టం) న్యూస్ :** అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో అమరావతి బిల్లుకు ఆమోదం లభించడంతో నార్పల మండల కేంద్రంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి అలం నరసానాయుడు ఆదేశాల మేరకు జిల్లా టిడిపి నాయకులు అలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో దాదాపు 200 మందితో నార్పల క్రాసింగ్ నుండి గాంధీ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఐదుకోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఎదురుచూసిన ఆకాంక్షలను సఫలంగా తీర్చిన చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా నారా లోకేష్ , ఎన్డీఏ కూటమి ఎంపీలు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని పార్లమెంట్‌లో కలసి, ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పంపిన తీర్మానంపై లోక్‌సభలో జరిగిన సుదీర్ఘ చర్చ తరువాత, అన్ని ప్రధాన పార్టీలు సమగ్ర మద్దతుతో బిల్లుకు ఆమోదం ఇచ్చి, రాష్ట్ర ప్రజలకు అపార సంతోషాన్ని అందించాయన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి అమరావతికి చట్టబద్ధతను అందించడంలో చూపిన ప్రత్యేక కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బండ్లపల్లి కుల్లాయప్ప, మాజీ కన్వీనర్ ఎర్రి నాగప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి అమిలినేని సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పి ఎల్ లక్ష్మీనారాయణ, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవీకాలం ముగిసిన సర్పంచ్‌కి ఘన సత్కారం

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 2 చట్టం ప్రతినిధి :** ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో" సర్పంచ్ దోండపాటి అనిత ఏసుపాదం లకు ఘన సత్కారం.ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామం నేటితో" సర్పంచ్ ల పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా" ఇండియన్ యాక్ట్స్ అవెర్నేస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు ఆద్వర్యంలో" ఈదర గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ దోండపాటి అనిత ఏసుపాదం లను సత్కరించారు, ఈ సందర్భంగా అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ, దోండపాటి అనిత ఏసుపాదం 2021 సం"లో స్థానిక ఎన్నికలలో ఈదర గ్రామము నందు మొట్ట మొదటి సారిగా గ్రామంలో" స్వయం శక్తితో" షెడ్యూల్డ్ క్యాష్ట్



నుండి గ్రామ సర్పంచ్ గా ఏన్నికైన నాటి నుండి నేటి వరకు గ్రామంలో" ఏండ్ల తరబడి ఉన్న సమస్యలను పరిష్కరించడంలో" ఎనలేని కృషి చేశారని, ముఖ్యంగా మసీదు సెంటర్ నుండి బోద్దనపల్లి గ్రామం వరకు రోడ్డు, మంచి నీటి ట్యాంక్ నిర్మాణం లో" రాజకీయ కక్షతో పనులు అడ్డుకోన్ననూ తనదైన సైలిలో" గ్రామముని అభివృద్ధి చేసిచూపించారని, ముఖ్య మంత్రి సహయ నిది గ్రామస్తులకు చేరే క్రమంలోనూ, పౌరులకు నిత్యము అందుబాటులో అండగా నిలుస్తున్నరని అన్నారు, ఈ కార్యక్రమంలో" పంచాయితీ కార్యదర్శి అమిరినేని ఉమా శంకర్, సిబ్బంది, గ్రామస్తులు, గరిసేపల్లి శ్రీనివాస రావు, అడపా సుధీర్, బడుగు హేమంత్, మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ రాష్ట్ర కార్యదర్శి లంకపల్లి ఏంకోజి, అగిరిపల్లి మండలం ఉపాద్యక్ష్యుడు బోడ్డు పూర్ణ, పుల్లయ్య, ఇండియన్ యాక్ట్స్ అవెర్నేస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోండపాటి కోటేశ్వరరావు, ముల్లంగి రవి రాజా,యశ్వంత్ కుమార్ అయ్యంకి ప్రేమ్, లక్ష్మీ, పలువురు పాల్గొన్నారు.

# దుండ్రపల్లిలో గ్రామసభ



**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 2,( చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండలంలోని దుంద్ర పల్లి గ్రామంలో గ్రామ సభ కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి జంగం అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని అనేక కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 2,( చట్టం బ్యూరో) :** పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన ఇలియాజ్ ఖాన్ అనునతడు తన ట్రాక్టర్ నందు మానేరు వాగు నుండి ఇసుకను దొంగలించి అక్రమంగా రవాణా చేస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని రజ్వీచామన్ వద్దకరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు అట్టి ట్రాక్టర్ను సీజ్ నిందితుడు పై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపించనైనది మరియు అక్రమ ఇసుక రవాణాకు అలవాటు పడిన వారిపై సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని అలాగే ఎమ్మార్వో గారి ముందు లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ చేస్తామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.




# హెల్మెట్ లేకుంటే గ్రామంలోకి ప్రవేశం ఉండదు...

- **ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలి.**
- **ఎస్సై శివరామకృష్ణ.**



**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, ఏప్రిల్ 2 (చట్టం న్యూస్) :** ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించని ఎడల వారికి గ్రామంలోనికి ప్రవేశం ఉండదని తొర్రూర్ అదనపు ఎస్ఐ శివరామకృష్ణ అన్నారు.మండల కేంద్రంలోని జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టువీలర్,ఫోర్ వీలర్ నడిపే ప్రయాణికులకు హెల్మెట్ సీటు బెల్టు పెట్టుకొని ప్రయాణం చేయాలని సురక్షితంగా తన గమ్యాన్ని చేరుకోవాలని పైలట్ ప్రాజెక్టుగా జిల్లా వ్యాప్తంగా అవగాహన నిర్వహించారు. అందులో భాగంగా చీకటాయపాలెంలో పోలీస్ శాఖఆధ్వర్యంలో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అనంతరం సెకండ్ ఎస్ఐ శివరామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలు వివరిస్తూ ప్రతి ఒక్కరు పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా ప్రతి ఒక్కరు పాటించాలని ప్రతి ప్రయాణికుడు హెల్మెట్ బాధ్యతగా పెట్టుకోవాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని ప్రయాణికులకు సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు నిర్మించి. సైబర్ నేరగాళ్ల అవగాహనను కల్పించారు. అదేవిధంగా యువత గంజాయి స్మగ్లింగ్ ఇతరత్రా వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలోని హెల్మెట్ లేని వారికి హెల్మెట్ ను బాధ్యతగా కొనుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి మరియు ఉప సర్పంచ్ పొడకంటి సరస్వతి శేఖర్, వార్డు సభ్యులు కటకం రమేష్, కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు దుండి వీరన్న, మరియు గ్రామస్తులు బూర్గుల వెంకన్న, వేల్పుగొండ రాంబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.




**పెగడపల్లి, ఏప్రిల్ 02 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని ఐటి పెల్లి గ్రామంలో హనుమాన్ భక్తమండలి స్వాములు ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. స్వాములు ఉదయం ప్రత్యేక పూజలు చేశారు హనుమాన్ గుడి నుండి రాములవారి గుడి వరకు పూలమాలలతో యాత్రగా బయలుదేరి రాముల వారి గుడి నుండి పంచామృతాలతో హనుమాన్ గుడి వరకు శోభయాత్ర నిర్వహించారు. అనంతరం వేద పండితులైన అర్చకులు కేదార్ గోవిందస్వామి అర్చకులతో ప్రత్యేక పూజలు చేయించి హోమాయాగాలు వేద మంత్రాలతో పూజ చేయడం జరిగినది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.





# అక్షరాలతో శివలింగం

**కొడిమ్యాల, ఏప్రిల్ 2 (చట్టం) :** కళలకు కాదేది అనర్హం అన్నట్టు అక్షరాలతో శివలింగం క్రియేట్ చేయడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన ముమ్మడి రా జ క ు వ ా ర ్ చిత్రలేఖనం బోధకులు మొబైల్ ఫోన్ లో అక్షరాలు టైప్ చెసే క్రమంలో పలు రూపాలు రావడం గమనించి ఏదైనా ఒక రూపం క్రియేట్ చేయాలనే ఆలోచనతో ఆంగ్ల అక్షరాల అమరికతో చిన్నపాటి సృజనాత్మక శివలింగం రూపం క్రియేట్ చేయడం జరిగింది.







## మూడు ముక్కల రాజధాని చెక్ అమరావతి రాజధాని శాశ్వతం



అమర ంఆవతి= అమరావతి
అంటే మృతి లేని నాశనము లేని(దేవతల)శాశ్వత నివాసం నగరము/పట్టణమని అర్థం!

నవ్యఆంధ్ర ప్రదేశ్ కలలు నిజం
ఐదు కోట్ల ఆంధ్రుల ఆశఫలం!
మూడు ముక్కల రాజధానికి చెల్లు చీటీ!ఇక అమరావతికి శాశ్వత స్థిర చిరాయు స్థానం!

A.P.అంటే A అమరావతి
P.... పోలవరం తో సరి కొత్త నినాదం తో పరుగులిడి
కొన్ని అవగాహన లేని దుష్ట శక్తుల బారిన పడి ఆలస్యం, అ ం ు న సా ధి ం చా ం చ ట్ట బ ద్ధ త ! పార్లమెంటులో ఏకగ్రీవ ఆమో దం! దేశ ప్రజలు హర్షనీయం!

అమరావతిరైతులత్యాగఫలం
కూటమి ప్రభుత్వం నిర్విరామ అలుపులేనిఅకుంఠితదీక్షకృషి
నవ్య ఆంధ్ర ప్రదేశ్ ఆరంభం!
2014 నాటి ప్రధాని నరేంద్ర మోడీ వేసినశిలాఫలకంమరల
మరల అతనిచే2025నపునః
ప్రారంభం పార్లమెంటు మోడీ చే శాశ్వత ఆమోదం! తగిన నిధులు విడుదల!
భారతదేశా న అగ్రగన్యప్రధానఅతిముఖ్య పట్టణంగా ప్రణాళికా రచన!
పెద్ద పెద్ద కారిడార్లతో, షడ్బుజ ప్రధాన రహదారులతో, ప్రత్యేక రైలు, విమాన,మార్గాలతో, బాహుళ అంతస్తుల, భవన కాంప్లెక్స్ లతో, బహువిధ కారీడార్‌ల కల్పనలతో అన్ని ముఖ్య పట్టణాలను అనుసం ధాన, బహుముఖ వ్యూహం!

పారిశ్రామిక వాడలు, గౌతమ బుద్ధుని,తిరుమల వెంకటేశ్వ ర స్వామి,ఇస్కాన్ టెంపుల్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు. విశ్వరూప గొప్ప విశ్వ నగరం!


ఉండవల్లిచారిత్రాత్మకగుహలు
కృష్ణమ్మ పరవళ్ల నీటి తేటల తో, అలారారు అమరావతి!
భారతదేశాన ప్రత్యేక విశిష్ట వినోదవిజ్ఞానపర్యాటక కేంద్రం!
ఆంధ్రుల చిరకాలవాంఛ నెరవే
అమరలింగేశ్వరునికృపతోడ!
తోడ్పడిన అందరికీ శతకోటి నమోకృతజ్ఞతాభివందనాలు!
ఆంధ్రులఅమరావతికిజై

డాక్టర్ ప్రాత రాజశేఖర్,
ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు,
చోడవరం.



చట్టం సాహితీ లోకం 95814 19999

## శ్రీకృష్ణ దేవరాయలు



సాహిత్య సమరాంగణ సార్వభౌముడిగా వెలుగొందిన ఆంధ్ర భోజుడు, తుళు వంశాధీశుడు శ్రీకృష్ణ దేవరాయలు....
కన్నడ రాజ్య భుజ బల పరాక్రమశాలి.
తుంగభద్ర నదీ తీరాన వెలసిన విజయనగర సామ్రాజ్యపు అజేయ వీర శిఖామణి.

దేశభాషలందు తెలుగు లెస్స అని చాటిన సాహితీ ప్రియుడు.
అష్టదిగ్గజ కవుల మేధస్సుతో భువన విజయం సభను అలంకరించిన కళా పోషకుడు.
ఆముక్తమాల్యద వంటి అద్భుత కావ్యాన్ని సృజించిన నిరుపమాన పండిత రాజేంద్రుడు.
శత్రువుల గుండెల్లో నిదురపోయిన గజపతి విజయ సోపానాల అజేయ యుద్ధ తంత్రజ్ఞుడు.

హంపి నగర వీధుల్లో రత్నాలు రాశులుగా పోసి అమ్మిన వైభోగ ధీశాలి.
విఠలాలయ శిల్ప సంపదలో సప్తస్వరాలు పలికించిన అపురూప కళా హృదయ చక్రవర్తి.
మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రజలందరినీ కన్న బిడ్డల్లాగ పాలించిన పరమ దయామయుడు.
దక్షిణ భారతాన హైందవ ధర్మ రక్షణకు నడుం బిగించిన ధర్మ వీరుడు.

తెలుగు గడ్డపై స్వర్ణయుగాన్ని ఆవిష్కరించి, ఘనత వహించిన యుగ పురుషుడు.
శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు ఆదేశంతో తెలుగులో కావ్యం వ్రాసిన పరమ భక్త శిరోమణి.
కొండవీడు కొండపల్లి దుర్గాలను జయించి సామ్రాజ్యపు జెండాను ఎగురవేసిన రణధీరుడు.
రాయల పాలనలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లింది మన విజయనగరం.

శిల్పకళా చాతుర్యానికి కాణాచిగా హంపిని తీర్చిదిద్దిన గొప్ప దూరదృష్టి కలిగిన పాలకుడు.


పద్మ వ్యూహం వంటి కోటలను నిర్మించి శత్రు దుర్భేద్యంగా మార్చిన మహాబలశాలి.
విదేశీ యాత్రికుల ప్రశంసలు పొందిన సాటిలేని మేటి పరిపాలనా దక్షుడు.
అరివీర భయంకరుడైన యుద్ధ వీరుడు, మరియు అపర సరస్వతీ పుత్రుడు.
తరతరాలకు తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అఖండ తేజస్సు.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్,
శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



చట్టం సాహితీ లోకం 95814 19999

## ఎందుకు వ్రేలాడేనో...?



నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమన్నందుకా..?
నీ అగర్బ శత్రువునైన క్షమించమన్నందుకా...?
నరహత్య చేయవద్దన్నందుకా...?
నీ పొరుగు వానిని దోచుకోవద్దనందుకా..?
నీ పొరుగువాని
భార్యని ఆశించవద్దన్నందుకా?
వ్యభిచారం చెయ్యవద్దన్నందుకా...?
పక్కవానిది దొంగిలించవద్దన్నందుకా...?
రోగులను స్వస్థపరచినందుకా...?
పేదవారిని దగ్గరగా చేర్చుకున్నందుకా..?
వేష దారులను నిలదీసినందుకా..?
ఈ లోకం కోసం జన్మించి...
ఈ లోకం కోసం ప్రార్థించి..
ఈ లోకం కోసం
గట్టి మేలులు
తలపెట్టి నందుకా...?
మీరు బానిసలు కాదు
స్వేచ్ఛగా జీవించండని
మీరు కపటంతో గాక
ప్రేమతో జీవించండని
నటించవద్దు..
క్రియల్లో "మీ ప్రేమను "
చూపించూడని...
నిత్యం బోదించినందుకా...?
మీరే చెడ్డవారైతే
మీ పిల్లలకు "మంచినడవడిక" ఎలా వస్తుందని... ప్రశ్నించినందుకా...?
ఎందుకు క్రీస్తును
కొయ్యమ్రాను
సిలువపై వ్రేలాడదీసి
చంపారు...ఇది
"అన్యాయపు మరణం"
కలవరి కొండపై" క్రీస్తు ప్రాణం "
"ఈ మానవ ప్రపంచం కోసం"
తల్లడిల్లింది...
తనను చంపుతున్న
వారిని కూడా
"క్షమించమని "
వారు ఏమి చేస్తున్నారో..?
వారికే తెలియదని
ప్రార్థించిన
" ఏకైక దేవుడు "

"యేసుక్రీస్తు "
మతాలు మారడం కాదు
క్రీస్తు కోరుకున్నది...
"నీ మనసు మారాలి"...
నువ్వు ప్రేమతో నింపబడాలి...
ఈ ప్రపంచమే
నీదన్న భావన
నీకు కలగాలి...
"అందరినీ ప్రేమించగలగాలి"
అవసరమైతే న్యాయం కోసం
మన ప్రాణాన్ని ఇవ్వాలన్న
క్రీస్తు బోధనలు....
ఈ ప్రపంచాన్ని"
క్రోధాల పగల
ప్రతీకారాల నుండి
నుండి "చల్లని ప్రేమ వైపు"
తిప్పగలిగాయి....
మనుషుల్లో మానవత్వాన్ని
తట్టి లేపాయి....
ఇది "అసలైన దైవత్వం "
ఇది క్రీస్తు నేర్పిన పాఠం
నేడు మంచి శుక్రవారం
"గుడ్ ఫ్రైడే సందర్భంగా"..
ప్రపంచ ప్రజలందరికీ
"ప్రేమ పుట్టాలని "
ఈ ప్రపంచమే
శాంతితో నిండలని
కోరుకుంటూ...

డా" కందుల సుధాకర్ తెలంగాణ కేసరి,
సేవరత్న, స్వర్ణనంది అవార్డు గ్రహీత.
ఖమ్మం జిల్లా 9390708322.


చట్టం సాహితీ లోకం 95814 19999

## గోరంత దీపం



కొద్ది సమయంలో అస్తమించే సూర్య భగవానుడు
తిండి కోసం తిరిగి తిరిగి గూళ్ళకు చేరుతున్న పక్షులు
తిమిరాన్ని పోగొట్టటానికి
చిరు దీపం వెలిగించి
అజ్ఞాన అంధకారాన్ని తొలగించటానికి
పుటలు తెరుచుకున్న పుస్తకం
ఆ చిరు కాంతి లోనే ఎందరో విద్య నేర్చుకున్న వైనం
గోరంత దీపం వెలుగులోనే గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు
తమ చదువు కొనసాగించి ప్రపంచానికి అయ్యారు మార్గదర్శకులు
చిరు దీపం కాదది పట్టుదల ఉన్నవారికి ఆశాదీపం
ప్రగతి రథచక్రాలకు దారి దీపం
మహోన్నత శిఖరాలకు ఎందరినో చేర్చిన కాంతి దీపం
అక్షరాలను నేర్చుకుంటేనే పెరుగుతుంది విజ్ఞానం
పారిపోతుంది మనలోని అజ్ఞానం
శాస్త్ర విజ్ఞానమే దేశ ప్రగతికి నిదర్శనం
మడికట్టుకుని కూర్చుంటే మానవుడు కాలేడు మహనీయుడు
భ్రాంతిమాని కాంతి వెంట పయనిస్తేనే
దొరుకును పరిష్కారం
అనంత విశ్వంలో వెలుగులో నింపేది సూర్యనారాయణుడే
అంధకారం అలుముకున్నప్పుడు
వెలిగించిన చిరు దీపం దేవుడే
గోరంత దీపం కొండంత వెలుగు అన్న నానుడి నిజం
చీకట్లను తొలగించుకుంటూ పోవడమే జాగృతికి ప్రమోదం

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



చట్టం సాహితీ లోకం 95814 19999

## మదనపూర్ణిమ - దేవసేన

## షణ్ముఖుల పెళ్లి



సృష్టి మూలము ప్రేమరా
దైవత్వ మార్గము నెరగరా
సృష్టమతి వాంఛల నియంత్రణ
భక్తితో పూర్ణమ్మురా

సూర పద్మాసురుని వంచగ
సుత నొసంగెను శక్రుడు
పరస్పరదాంపత్య సుఖము
ప్రశాంతత లిడు స్కందుడు

గిరిజనాంగన వల్లి ఇచ్ఛాశక్తి
భక్తి ప్రేమ రూపిని
మురుగ నాకర్షించి గాంధర్వపు
వివాహము నాడెను

విజయశాలి వీరమురుగన్
వేద వ్యాధుల పీడనూడ్చును
నిజ ప్రశాంతత శుద్ధి
ప్రేమాధ్యాత్మికతనెద నించును

సృజనమూలము భక్తిమార్గము
జీవితము పరిపూర్ణమౌటకు
నిజమెరింగి జీవనాశ నియంత్రించ
ప్రేమ దయగా మారును

ధీరబుద్ధిని వీరషణ్ముఖు
దేహియని ప్రార్థించితే
వారలకు పరిపూర్ణజీవిత
మిచ్చు దయ కంకండదైవము

చిక్కనౌ సౌరుల వసంతము
మదనపూర్ణిమ వ్రతములో
చక్కనౌ భావాత్మ శుద్ధి
ప్రేమ దైవానుగ్రహంబును

చక్కనమ్మకు దేవసేనకు
స్వామికిని పెళ్లైన దినము
అక్కజము ధర్మపు ప్రతీక
వైదికార్థాంగినిగ దల్తురు

కామదేవుని కాలకాలుడు కాల్చె
కామము గాల్చు మనసును
కామశక్తిని ప్రేమశక్తిగ మార్చ
మార్గము భక్తి కాధ్యాత్మికతకకు

కామన లందున ప్రేమ ప్రేమ
నుండి భక్తికి పయనమగు
కామదేవుని రతీదేవిని తలచి
పూజలుసేయ మేలగు

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160397956

చట్టం సాహితీ లోకం 95814 19999

## ప్రపంచ శాంతి వర్ధిల్లాలి



ఇపుడు సామ్రాజ్యవాదం బుసలు కొడుతోంది
"అభినవ శకారుడు" తన దౌష్ట్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నాడు
ఆనాడు హిట్లర్ దమనకాండ ప్రపంచ దేశాలను కుదిపేసింది
ఏది నీది...? ఏది నాది...?
బలం ఉన్నవాడిదే రాజ్యం..
కుహనా కుతంత్రం.. దావానలం లా ప్రజ్వరిల్లుతూనే ఉంది
ఇది ఒక యుద్ధ ఉన్మాది అత్యాశకు...
అహంకారానికి పరాకాష్ట
ఆ రణ భూమిలో నీరు కలుషితం...
వాయువు కలుషితం...
యుద్ధ ఉన్మాదుల మనసులు ఎప్పుడూ కలుషితమే...!
ఆనాడు ఎగురవేసిన శాంతి కపోతాలు
ఎప్పుడో రక్త శిక్తమైనాయి...
ఏ శాంతి దూత మరలా ఆ కపోతాలను
ఎగురవేస్తాడో... వేచి చూడాలి...
ఇంధనమే ఇపుడు యుద్ధ కాంక్షకు మూలం..
పరోక్ష ఇంధనాలను మనమే సృష్టించుకుందాం...!
పశ్చిమ ఆసియాలో శాంతి పవనాలు మళ్ళీ
వీచాలి
మరలా మన వంట ఇంట్లో ఇల్లాలి మోమున
చిరునవ్వులు వికసించాలి
మరో హీరోషిమా - నాగ సాకి అనుభవాలు
రాకముందే అగ్ర రాజ్యాధినేతలు మేల్కొనాలి
ప్రపంచ దేశాధినేతల్లారా... ఏకం కండి..!
"శాంతి" కోసం అడుగులు వేయండి
అందరూ అనే మాటే... నేనూ అంటున్నాను....
ప్రపంచ శాంతి వర్ధిల్లాలి...!

కొత్తపల్లి కృష్ణారావు
ఫార్మసీ ఆఫీసర్
ఖమ్మం
8897467671

చట్టం సాహితీ లోకం 95814 19999

## శ్రీ రామ భక్త హనుమ జయంతి:

## అనంత కరుణ సాగరం (గేయం)

అదిగో రామ భక్త సన్నిధి,
అదిగో శ్రీ రామ భక్త సన్నిధి
అలవి కానీ కరుణ రూపమది
అనంత కరుణా సాగరమది

ఆశ్రీత వత్సలుడితడూ
ఆనంద భక్తి లోలుడూ
తాపసుల మానస చోరుడూ
ఇలలో వెలసిన ఈ దేవుడూ

మదినిండుగ కొలిచే మాదేవుడూ
మంచిని కాచిన మారుతి తనయుడూ
ఈసురోమని ఈజగతి నుండగా
ఈ తి భాదలు మదిన నుండగా

ఈదేర్చు నా స్వామి చెంత నుండగా
ఉర్వి నంతటిని కాపాడునా స్వామి
ఊ తమిచ్చిఅభయమిచ్చేటి రణ ధీరుడు

ఎవ్వరె దురైనా ఏ చోట ను న్నా
సమయమేదైన సమస్య ఏదైనా..
ఏమరు పాటుండక భక్తుల బ్రోచే మాదేవుడు
అహర హరము జగతిని రక్షించు ఈ దేవుడు

ఒక సారి శ్రీ రామనామ మన్నచో
మనమున పులకించు మా దేవుడు..
నమ్మిన వారిమదిలో కొలువైన ఈ దేవుడు
అసురులపాలిట తాండవ రుద్రుడు ఈ దేవుడు

త్రికరణ శుద్ధిగమనమున కొలచిన
ఎదుట నిలిచే ఈ దేవుడు.
శరణాగత వత్సలుడితడు కారణ జన్ముడు
అంజనీ సుతుడుఅభయాంజనేయుడు
అర్ద గిరీసుడు ఈ హనుమంతుడు
ఆశ్రితజీవుల రక్షకుడితడు.. అనంత ప్రాణ కోటికి సంజీవ రాయుడు.. సంజీవ రాయుడు..

డాక్టర్ కవికోకిలకొఠారివెంకటరత్నం.
వి. కోట. చిత్తూరు జిల్లా,
9000169823.



చట్టం సాహితీ లోకం 95814 19999

## శ్రీరామరక్ష!



జీవితమనేది మనం నడిచే
ఒక దారి లాంటిది అనుకో!
మనకు తోడుగా నడిచేవారు
మనకోసం ఉంటారు
మనకు బదులుగా నడిచేవారు
మాత్రం మనకోసం ఉండరు
మనమే నడవాలి
అది ఎంత కష్టమైనా సరే!

మంచి మనసున్న ఏ మనిషినీ
హద్దు దాటి ఇబ్బంది పెట్టకండి
అందమైన అద్దం కూడా
ముందు అందంగానే కనపడుతుంది
పగిలినప్పుడు మాత్రమే పదునైన
ఆయుధంగా మారుతుంది
మనిషి మనసు కూడా అంతే
గాయపడకుండా చూడాలి
అది గాయపడితే జీవితమే చిన్నదై
మరణం కూడా శరణమే అనిపిస్తుంది.

మనిషికి జీవితాంతం
తోడుగా ఎవరూ ఉండరు
అలా ఉంటారనుకోవడం నీ భ్రమ
మనిషికి వాస్తవంగా
జీవితాంతం తోడుండేది
తన గుండె ధైర్యం ఒక్కటే
ఆ ధైర్యమే మనిషికి శ్రీరామరక్ష!

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385




## భవిష్య దృష్టి-ముందు చూపు...!

ముందు చూపు కావాలి
మార్గాన్ని నిర్దేశించు కోవాలి
ఆశయాన్ని కలిగి ఉండాలి
అవరోధాలు దాటుతూ
పోవాలి.
నేటి వాస్తవాలను తలుస్తూ
భయాన్ని నిర్మూలిస్తూ
బానిసత్వం వదులుతూ
కష్టాల సుడిగుండాలు
దాటాలి.
రేపటి ఆలోచన మార్గదర్శకమై సాగాలి
సమూల మార్పును కోరాలి
వినూత్నంగా నడవాలి
విమర్శలు విస్మరించాలి.
రేపటి గొప్ప ఫలితం
సాధించే విజయం ప్రభంజనం కావాలి
చరిత్రలో నిలవాలి.
భవిష్యత్తును పట్టించుకోకపోతే
భద్రత కోరుకోకపోతే


చట్టం సాహితీ లోకం 95814 19999

తిరోగమనం
తప్పదు
ఆదరణ దొరకదు.


డా.యణమనగండ్ల
రాజేందర్
వికాస వేదిక
కార్యదర్శి
ఇల్లందు,భద్రాద్రి
కొత్తగూడెం.



# చట్టం చిత్రం




## రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్





విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

-------------

## ఏడేళ్ల కల సాకారం కాబోతోంది

### రామాయణ దర్శకుడు నితీశ్ తివారీ




బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, దర్శకుడు నితీశ్ తివారీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'రామాయణ' సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను గురువారం చిత్రబృందం విడుదల చేసింది. రాముడి పాత్రలో రణ్‌బీర్ లుక్ ఎలా ఉంటుందనేది ఈ వీడియోతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దర్శకుడు నితీశ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్షణం కోసం తాను ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. రామాయణ' కోసం సుమారు ఏడు సంవత్సరాల నుంచి వర్క్ చేస్తున్నా. చిత్రీకరణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. కాకపోతే, గత ఏడేళ్లలో ప్రతిక్షణం నాకు గుర్తుకొచ్చింది ప్రేక్షకులు మాత్రమే. ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందా? అని ఎదురుచూస్తూ సమయాన్ని గడిపా. ఈరోజు మీ అందరి రియాక్షన్ చూసిన తర్వాత నా ఎదురుచూపులకు తగిన ప్రతిఫలం దక్కిందని నితీశ్ తివారీ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా 10,000 మంది వర్క్ చేస్తున్నారని టీమ్ ప్రకటించింది.

## వారణాసిలో రాముడు ఎలా ఉంటాడో?




దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'వారణాసి' అనే భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. గ్లోబల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా.. దాదాపు వెయ్యి కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమాను రామాయణాన్ని టచ్ చేస్తూ ఊహకందని విధంగా.. విజువల్ వండర్‌గా రూపొందిస్తున్నాడు రాజమౌళి. దీంతో మహేష్ బాబు రాముడి లుక్ ఎలా ఉంటుందా? అని అంతా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే వారణాసి వీడియో గ్లింప్స్ అదిరిపోయింది. తాజాగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఇది చూసిన తర్వాత.. వారణాసి రాముడి లుక్ రివీల్ అయితే మాత్రం.. ఇలా ఉండదని అర్థమవుతోంది. రాముడిగా రణ్‌బీర్ కపూర్ లుక్ బాగున్నప్పటికీ.. రాజమౌళి రాముడు ఎలా ఉంటాడా అన్న ఆసక్తి మాత్రం పెరుగతోంది. ఎందుకంటే.. శ్రీరాముడి సీన్ షూట్ తర్వాత.. ఇన్ని రోజుల కష్టానికి ఈ ఒక్క షాట్ చాలు.. అని అనిపించిందని స్వయంగా మహేష్ బాబునే ఓసారి చెప్పుకొచ్చాడు. కాబట్టి.. లుక్స్ పరంగానే కాదు, విజువల్ పరంగాను వారణాసి టాప్ నాచ్ అనేలా ఉంటుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు.




## డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి

### అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది.ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.





## మా ఇంట్లో ఆంజనేయుడిపై సూర్యకిరణాలు

### ప్రత్యేక వీడియో పంచుకున్న మెగాస్టార్ చిరంజీవి

అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆంజనేయస్వామికి పరమభక్తుడనే విషయం తెలిసిందే. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఒక ప్రత్యేక వీడియోను అభిమానులతో పంచుకున్నారు.

తన ఇంటిలోని పూజా మందిరంలో చోటుచేసుకొన్న ఓ అపురూప దృశ్యాన్ని ఈ వీడియోలో చూపించారు. ప్రత్యక్ష దైవం ఆ సూర్య భగవానుడి కిరణాలు మా ఇలవేల్పు హనుమంతుడిని స్పృశిస్తున్న అద్భుతమైన సన్నివేశాన్ని మీతో పంచుకుంటున్నాను' అని ఆయన ఈ వీడియో షేర్ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా మా పూజా మందిరంలో జరిగిన ఒక విశేషాన్ని మీతో పంచుకోవాలని ఈ వీడియో చేస్తున్నా. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సూర్యకిరణాలు సప్త వర్ణాలుగా మారి మా పూజా మందిరంలో ఉన్న హనుమంతుడిని స్పృశిస్తూ ప్రసరించడం చూస్తుంటే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఇటీవల మనం అయోధ్యలో





బాలరాముడి నుదిటిపై సూర్యకాంతి పడి మెరిసిన అద్భుతాన్ని చూశాం. అలాగే కోణార్క్, అరసవల్లి దేవాలయాల్లో కూడా సూర్య కిరణాలు భగవంతుడిని తాకే విశేషం అందరికీ తెలిసిందే. అలాంటి దైవానుభూతి మా ఇంట్లోనూ ఆంజనేయుడిని స్పృశించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా' అని చిరంజీవి తెలిపారు. అనంతరం అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు చెప్పారు.

## తెలుగులో తొలి ఎఐ చిత్రం... అంబ ద రివెంజ్

తెలుగు సినీ పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికే విధంగా.. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న తొలి ఫీచర్ ఫిల్మ్ 'అంబ' ద రివెంజ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సాంకేతిక విప్లవాన్ని తెరపైకి తీసుకువస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తుండగా.. రాణి మాడిసన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక జయవర్ధన్ మాడి క్రియేటివ్ డైరెక్టర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ లలితకళా ఫిలిమ్స్, నక్క తోక ఫిల్మ్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. పౌరాణిక ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో పాటు ఏఐ టూల్స్ వినియోగంతో విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.



# చట్టం స్పోర్ట్స్



## ధోనీ, కపిల్ దేవ్‌కు క్షమాపణలు చెప్పిన యువరాజ్ సింగ్..

తన తండ్రి యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో టీమిండియా దిగ్గజ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్‌కు స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ బహిరంగంగా క్షమాపణలు చెప్పాడు. ఇలా మాట్లాడవద్దని తన తండ్రికి కూడా సూచించినట్లు పేర్కొన్నాడు.మాజీ క్రికెటర్, కోచ్ అయిన యోగ్‌రాజ్ సింగ్ తరుచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ విజయాల్లో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించినప్పటికీ, అతని కెప్టెన్సీ రాకుండా ధోనీ అడ్డుకున్నాడని యోగ్‌రాజ్ సింగ్ పలు ఇంటర్వ్యూల్లో ఆరోపించాడు. అంతేకాకుండా తన కెరీర్ త్వరగా ముగియడానికి దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ కారణమని చెప్పాడు. ఆ సమయంలో అతన్ని చంపాలనుకున్నానని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర దుమారం రేపాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న యువరాజ్ సింగ్‌ను తన తండ్రి యోగ్‌రాజ్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు గురించి ప్రశ్నించగా విచారం వ్యక్తం చేశాడు. ఇలా మాట్లాడకుండా తన తండ్రిని అడ్డుకునే ప్రయత్నం చేశానని తెలిపాడు. 'నేను కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీలకు క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను. ఇది సరికాదని మా నాన్నకు కూడా చెప్పాను'అని ఆ ఇంటర్వ్యూలో యువరాజ్ సింగ్ బదులిచ్చాడు. 1980లో భారత జాతీయ జట్టు నుంచి కపిల్ దేవ్ తనను తప్పించారని, ఆ తర్వాత నార్త్ జోన్, హర్యానా జట్ల నుంచి కూడా తొలగించాడని యోగ్ రాజ్ సింగ్ ఆరోపించాడు. ఆ సమయంలో కపిల్ దేవ్‌ను చంపాలనుకున్నానని గతేడాది ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. చండీగఢ్‌లోని కపిల్ నివాసానికి పిస్టల్‌తో వెళ్లానని చెప్పుకొచ్చాడు. 'కపిల్ దేవ్ భారత్, నార్త్ జోన్, హర్యానా జట్లకు కెప్టెన్‌గా ఉన్నప్పుడు నన్ను అకారణంగా జట్టు నుంచి తొలగించాడు. నా భార్య(యువరాజ్ సింగ్ తల్లి) ఈ విషయమై కపిల్ దేవ్‌ను నిలదీయాలని కోరింది. ఆ వ్యక్తికి బుద్ధి చెబుతానని నేను ఆమెతో అన్నాను. నా పిస్టల్ తీసుకుని సెక్టర్ 9లోని కపిల్ ఇంటికి వెళ్లాను. అతను తన తల్లితో కలిసి బయటకు వచ్చాడు. నేను అతడిని చాలా తిట్టాను. నీ వల్ల నేను ఒక స్నేహితుడిని కోల్పోయానని అరిచాను.నువ్వు చేసిన పనికి ప్రతిఫలం అనుభవిస్తావని చెప్పాను. నీ తలలోకి బుల్లెట్ దింపాలనుంది. కానీ నీ పక్కన ఉన్న నీ పుణ్యమూర్తి అయిన తల్లి కోసం వదిలేస్తున్నాను అని చెప్పాను. ఆ క్షణమే నేను క్రికెట్ ఆడకూడదని, యువీని ఆడించాలని నిర్ణయించుకున్నాను'అని యోగరాజ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. యోగరాజ్ విమర్శలు కేవలం కపిల్ దేవ్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిషన్ సింగ్ బేడీ, ఎంఎస్ ధోనీ వంటి ఇతర దిగ్గజాలపై కూడా ఆయన విమర్శలు గుప్పించాడు. 'నేను బిషన్ సింగ్ బేడీ, కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీల గురించి మాట్లాడుతున్నాను. నేను ఎవరితో అయితే ఉన్నానో వారి గురించి మాట్లాడగలను. వారు ప్రజలను చాలా హీనంగా చూశారు. తప్పు ఎప్పుడూ తప్పే. రెండు తప్పులు కలిసి ఒక ఒప్పిదాన్ని చేయలేవు. మన క్రికెటర్లను, జట్టును మన కెప్టెన్లే నాశనం చేశారు.'అని యోగరాజ్ వ్యాఖ్యానించాడు.

## ఎక్కువ మ్యాచులు ఆడే ఛాన్స్ దక్కుతుందని లక్నోలోకి

టీమిండియా గ్రేట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన సొంతగడ్డ ముంబై ఇండియన్స్ ని వీడి లక్నో సూపర్ జెయింట్స్ తో ఐపీఎల్లో ఆడటంపై స్పందించాడు. అంతకుముందు మెగా వేలానికి ముందు ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ స్థానంలో అర్జున్ ని లక్నో తీసుకుంది. దీంతో ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఆయన లక్నో సూపర్ జెయింట్స్ గూటికి చేరాడు. 2021లో ముంబై ఇండియన్స్ ( ద్వారా ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన ఈ యంగ్ ఆల్ రౌండర్, 2025 వరకు అదే ఫ్రాంచైజీలో కొనసాగాడు. అక్కడ అవకాశాలు తక్కువగా రావడంతో ఈ ఏడాది లక్నో టీమ్ ఆయన్ని సొంతం చేసుకుంది. కొత్త టీమ్ తరపున ఇంకా డెబ్యూ చేయకపోయినప్పటికీ, ముంబై కంటే ఇక్కడ ఎక్కువ మ్యాచులు ఆడే ఛాన్స్ దక్కుతుందని అర్జున్ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. రీసెంట్‌గా ఒక పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న అర్జున్ తన కెరీర్ విషయాలను షేర్ చేసుకున్నాడు. ముంబై టీమ్‌లో బౌలింగ్ బాగా చేసినా ఎక్కువ అవకాశాలు రాలేదు కదా అని అడిగిన ప్రశ్నకు ఆయన చాలా మెచ్యూర్డ్‌గా సమాధానం ఇచ్చాడు. "ఎక్కువ మ్యాచులు ఆడాలని ఎవరికి ఉండదు? బెంచ్ మీద కూర్చోవడం ఎవరికీ ఇష్టం ఉంటుంది. కానీ కష్టపడి పని చేయడం, అవకాశం వచ్చినప్పుడు పర్ఫార్మ్ చేయడం మాత్రమే మన చేతుల్లో ఉంటుంది" అని అర్జున్ స్పష్టం చేశాడు.ప్రస్తుతం ఐపీఎల్‌లో హాట్ టాపిక్‌గా మారిన 'ఇంపాక్ట్ ప్లేయర్' రూల్‌పై అర్జున్ తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో గానీ, ఇతర లీగ్స్‌లో గానీ ఇలాంటి రూల్ లేదని ఆయన గుర్తు చేశాడు. "క్రికెట్ అంటే 11 మంది ఆడే ఆట. ఆ 11 మందినే ఎంచుకుని ఆడాలి. వ్యక్తిగతంగా నేను ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌కు వ్యతిరేకం" అంటూ సీనియర్ ప్లేయర్ల వాయిస్‌ను వినిపించాడు. ఈ రూల్ వల్ల ఆల్ రౌండర్లకు వచ్చే ఇబ్బందులను ఆయన పరోక్షంగా ప్రస్తావించాడు.లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ టాప్ ఆర్డర్ చాలా బలంగా ఉన్నప్పటికీ, మిడిల్ ఆర్డర్ కాస్త బలహీనంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో అర్జున్ టెండూల్కర్‌ను నెంబర్ 6, 7 లేదా 8 స్థానాల్లో బ్యాటింగ్‌కు పంపే ఛాన్స్ ఉంది. బ్యాటింగ్‌లో తన సత్తా చాటడానికి అతడు సిద్ధంగా ఉన్నాడు. టీమ్ మేనేజ్మెంట్ ఏ పొజిషన్ ఇచ్చినా ఆడేందుకు రెడీ అని అర్జున్ తెలిపాడు. తమ టీమ్



మిడిల్ ఆర్డర్ కూడా చాలా పవర్‌ఫుల్ అని, టీ20 ఫార్మాట్‌లో ఎవరైనా ఎవరినైనా ఓడించొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ టోర్నమెంట్‌లో లక్నోకు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశాడు. వారసత్వం ఉన్నప్పటికీ తనకంటూ ఒక సపరేట్ గుర్తింపు కోసం అర్జున్ టెండూల్కర్ పోరాడుతున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్స్, కోచ్‌ల గైడెన్స్‌లో ఆయన ఈ సీజన్‌లో ఎలా రాణిస్తారో చూడాలి. ఫాస్ట్ బౌలింగ్‌తో పాటు లోయర్ ఆర్డర్‌లో మెరుపులు మెరిపిస్తే అర్జున్ కెరీర్ మలుపు తిరిగే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు రాస్సీ వాన్ డెర్ డస్సెన్ గుడ్ బై!

దక్షిణాఫ్రికా స్టార్ క్రికెటర్, వెటరన్ బ్యాటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో 37 ఏళ్ల వయసులో ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తన అంతర్జాతీయ కెరీర్లో దక్షిణాఫ్రికా తరఫున మూడు ఫార్మాట్లలోనూ ప్రాతినిధ్యం వహించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించాడు.తన రిటైర్మెంట్‌ను ప్రకటిస్తూ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అత్యంత భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశాడు. "దక్షిణాఫ్రికా జెర్సీని ధరించడం అనేది ఓ ఆటగాడిగా నా జీవితంలో అత్యున్నత శిఖరం. ఈ ప్రయాణం నా పట్టుదలను, అంకితభావాన్ని నిరంతరం పరీక్షిస్తూనే.. మరిచిపోలేని గౌరవాన్ని అందించింది. నా దేశం కోసం ప్రాతినిధ్యం



వహించడం నా జీవితంలో దక్కిన అతిపెద్ద పురస్కారంగా భావిస్తాను" అని రాస్సీ వాన్ డెర్ డస్సెన్ రాసుకొచ్చాడు. అంతర్జాతీయ మ్యాచ్‌ల నుంచి తప్పుకున్నా.. దేశవాళీ క్రికెట్లో తన జట్టు 'లయన్స్' తరఫున ఆడతానని, భవిష్యత్తులో కోచ్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించే ఆలోచన ఉందని రాస్సీ వాన్ డెర్ డస్సెన్ స్పష్టం చేశాడు.అంతర్జాతీయ వేదికలపై రాణించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న లీగ్ అయిన ఐపీఎల్‌లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. 2022లో రాజస్థాన్ రాయల్స్ తరఫున రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. అయితే ఆ జట్టులో ఉన్న విపరీతమైన పోటీ కారణంగా రాస్సీ వాన్ డెర్ డస్సెన్‌కు కేవలం మూడు మ్యాచ్‌ల్లో కేవలం 22 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆ తర్వాత జరిగిన వేలంలో ఏ జట్టూ ఆసక్తి చూపకపోవడంతో ఐపీఎల్‌లో రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ప్రస్థానం త్వరగానే ముగిసింది.ఈ స్టార్ క్రికెటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ ఆలస్యంగా అంటే 2019లో అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టినప్పటికీ.. అతి తక్కువ కాలంలోనే దక్షిణాఫ్రికా జట్టు బ్యాటింగ్ వెన్నెముకగా మారాడు. తన కెరీర్లో మొత్తం 18 టెస్టులు, 71 వన్డేలు, 57 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 6 అర్ధ సెంచరీలతో 905 పరుగులు సాధించగా.. వన్డేల్లో 6 సెంచరీలు, 17 అర్ధ సెంచరీల సాయంతో 2,657 పరుగులు చేసి అద్భుతమైన సగటును నమోదు చేశాడు. టీ20 ఫార్మాట్లో 10 అర్ధ శతకాలతో 1,406 పరుగులు బాదాడు.ఆగస్టు 2025లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో చివరిసారిగా దక్షిణాఫ్రికా జెర్సీలో కనిపించిన రాస్సీ వాన్ డెర్ డస్సెన్.. తన ఆటతో జట్టుకు ఎన్నో క్లిష్ట సమయాల్లో అండగా నిలిచాడు. ముఖ్యంగా వన్డేల్లో డస్సెన్ స్థిరమైన బ్యాటింగ్ జట్టుకు ఎంతో బలాన్ని ఇచ్చేది. ఇప్పుడు ఆయన రిటైర్మెంట్‌తో దక్షిణాఫ్రికా మిడిలార్డర్‌లో ఓ శకం ముగిసినట్లయింది. ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తూ సహచర ఆటగాళ్లు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## అభిషేక్ శర్మ నంబర్ వన్ ఇషాన్ కిషన్ నంబర్ టూ

### టాప్ పది స్థానల్లో నలుగురు భారతీయులు ! ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల..





అంతర్జాతీయ క్రికెట్ మండలి టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. టాప్ రెండు స్థానాలను భారత యువ సంచలనాలు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ కైవసం చేసుకున్నారు. అభిషేక్ శర్మ ఏకంగా 875 రేటింగ్ పాయింట్లతో నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకోగా.. అగ్రస్థానానికి కేవలం నాలుగు పాయింట్ల దూరంలో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ 871 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. భారత క్రికెట్ చరిత్రలో ఇలా ఇద్దరు ఆటగాళ్లు టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వరుసగా తొలి రెండు స్థానాలను ఆక్రమించడం ఇదే తొలిసారి. టాప్ 10 స్థానంలో మొత్తం నలుగురు భారతీయులు ఉండటం మరో విశేషం. యువ సంచలనం తిలక్ వర్మ ఆరో స్థానంలో నిలవగా.. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఏడో స్థానంలో కొనసాగుతూ అంతర్జాతీయ స్థాయిలో భారత ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తున్నారు. టాప్ 20 బ్యాటర్ల జాబితాలో ఇతర దేశాల ఆటగాళ్ల స్థానాల్లో స్వల్ప మార్పులు మాత్రమే చోటుచేసుకున్నాయి. ఇంగ్లండ్ వెటరన్ బ్యాటర్ జోస్ బట్లర్ ఒక స్థానం ఎగబాకి ఎనిమిదో ర్యాంకుకు చేరుకోగా, న్యూజిలాండ్‌కు చెందిన టిమ్ సీఫెర్ట్ ఒక స్థానం దిగజారి తొమ్మిదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. ఇటీవలే న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతంగా రాణించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కించుకున్న దక్షిణాఫ్రికా ఆటగాడు కోనర్ ఎస్టర్‌హుజెన్ తన ర్యాంకును అమాంతం మెరుగుపరుచుకున్నాడు. గతంలో టాప్ 100 వెలుపల ఉన్న అతను ఏకంగా 39వ స్థానానికి దూసుకురావడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అదే సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన కివీస్ ఆటగాడు టిమ్ రాబిన్సన్ 32వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ విభాగం విషయానికి వస్తే ఆఫ్ఘనిస్తాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. భారత అగ్రశ్రేణి స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండో స్థానంలో నిలవగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐదో ర్యాంకులో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా అగ్రస్థానంలో ఆధిపత్యం చెలాయిస్తుండగా.. భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రెండో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో విశేషంగా రాణించిన దక్షిణాఫ్రికా బౌలర్లు గెరాల్డ్ కోయెట్జీ, ఒట్నీల్ బార్ట్‌మాన్ లాంటి అద్భుత ఆటగాళ్లు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారీగా ఎగబాకారు. రానున్న ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు టీమిండియా ఆటగాళ్లు మూడు విభాగాల్లోనూ సత్తా చాటుతుండటం భారత క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహం నింపుతోంది.

## అభిషేక్ శర్మ క్యాచ్ ఔట్‌పై దుమారం..

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ వివాదాస్పద రీతిలో ఔటయ్యాడు. దూకుడుగా బ్యాటింగ్ చేసిన అభిషేక్ శర్మ(21 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 48) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. బ్లెస్సింగ్ ముజర్బానీ బౌలింగ్‌లో అతను ఇచ్చిన క్యాచ్‌ను డీప్ స్క్వేర్ లెగ్‌లో వరుణ్ చక్రవర్తి అందుకున్నాడు. అయితే ఈ క్యాచ్‌ను అందుకునే క్రమంలో బంతి నేలకు తాకినట్లు అనిపించింది. దాంతో ఫీల్డ్ అంపైర్ థర్డ్ అంపైర్ సమీక్ష కోరాడు. పలు కోణాల్లో రిప్లేలను పరిశీలించిన థర్డ్ అంపైర్.. చివరకు ఔట్‌గా ప్రకటించాడు. కానీ రిప్లేలో కూడా బంతికి నేలకు తాకినట్లు కనిపించింది. కానీ అంపైర్ స్పష్టమైన ఆధారం లేకుండా ఔటివ్వడంతో అభిషేక్ శర్మ తీవ్ర నిరాశతో మైదానం వీడాడు. ఈ నిర్ణయంపై అతను తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి కూడా అసహనంగా కనిపించాడు. ఫోర్త్ అంపైర్‌తో ఈ క్యాచ్ గురించి వాగ్వాదానికి దిగాడు. సోషల్ మీడియా వేదికగా అభిమానులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్పష్టమైన ఆధారం లేనప్పుడు బెనిఫిట్ ఆఫ్ బ్యాట్స్‌మన్ కింద నాటౌట్ ఇవ్వాల్సిందని అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి ఈ క్యాచ్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర వివాదాస్పదమైంది. ముజర్బానీ వేసిన 9వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకోగా.. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ముజర్బానీ ఈ ఓవర్‌లో వరుసగా రెండు వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఆ తర్వాత వచ్చిన అనికేత్ వర్మ(1) తీవ్రంగా నిరాశపర్చగా.. హెన్రీచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడలేకపోయారు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 226 పరుగులే చేసింది. హెన్రీచ్ క్లాసెన్(35 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీతో రాణించగా.. ట్రావిస్ హెడ్(21 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 46), అభిషేక్ శర్మ(21 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 48) దూకుడుగా ఆడారు. కేకేఆర్ బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబాని(4/41) నాలుగు




వికెట్లు తీయగా.. వైభవ్ అరోరా(2/47) రెండు వికెట్లు పడగొట్టాడు. కార్తీక్ త్యాగీ, అంకూల్ రాయ్ చెరో వికెట్ పడగొట్టారు.

........

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999